RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 25 పేజీలు: 04 బుధవారం 09 జులై 2025

## కేంద్రమంత్రి తో సీఎం భేటీ



మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి దిల్లీ పర్యటన కొనసాగుతోంది. ఈ పర్యటనలో భాగంగా కేంద్రమంత్రి పీయూష్ గోయల్‌తో సీఎం సమావేశమయ్యారు.జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్‌సిటీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. వరంగల్ విమానాశ్రయానికి ఆర్థిక సహాయం చేయాలని సీఎం రేవంత్ విజ్ఞప్తి చేశారు.మంగళవారం సాయంత్రం కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి జేపీ నడ్డాతో సీఎం భేటీ అయ్యారు. రాష్ట్రానికి సకాలంలో ఎరువులు సరఫరా చేయాలని కోరారు. వానాకాలం పంటకు యూరియా అందలేదని జేపీ నడ్డా దృష్టికి తీసుకెళ్లారు.




## మార్కెట్లో మరో బిట్ చాట్

మన సాక్షి గొంతుక డెస్క్ మెసెంజర్ యాప్ వాట్సప్‌నకు పోటీగా మరో యాప్ వచ్చేసింది. ట్విట్టర్ మాజీ సీఈఓ జాక్ డోర్సే కొత్తగా ఒక యాప్ ప్రారంభించారు. ఈ కొత్త యాప్ ఇంటర్నెట్ అవసరం లేకుండానే పనిచేస్తుందిట్విట్టర్ సహ వ్యవస్థాపకుడు జాక్ డోర్సే, ప్రారంభించిన ఈ యాప్ బీటా వెర్షన్ ఇప్పుడు టెస్ట్‌ఫ్లైట్‌లో అందుబాటులో ఉందని, వివరణాత్మక శ్వేతపత్రం బిట్ చాట్ లో అందుబాటులో ఉందని డోర్సే వెల్లడించారు. ఈ యాప్ పూర్తిగా బ్లూటూత్ మెష్ నెట్‌వర్క్‌లపై పనిచేసేలా రూపొందించబడింది.కొత్త యాప్ పనిచేసేందుకు ఇంటర్నెట్, సెంట్రల్ సర్వర్‌లు, ఫోన్ నంబర్‌లు లేదా ఇమెయిల్‌లు అవసరం లేదు, ఆఫ్-గ్రిడ్ కమ్యూనికేషన్ పద్ధతిలో పనిచేస్తుంది. "బ్లూటూత్ మెష్ నెట్‌వర్క్‌లు, రిలేలు మరియు స్టోర్ మరియు ఫార్వర్డ్ మోడల్‌లు, మెసేజ్ ఎన్‌క్రిప్షన్ మోడల్‌లు మరియు కొన్ని ఇతర విషయాలను" పరిశీలించే వ్యక్తిగత ప్రయోగంగా డోర్సే అభివర్ణించారు.



## బీసీల కోసం మరో ఉద్యమం..

మన సాక్షి గొంతుక డెస్క్ మేమెంతో మాకంత' అంటే జనాభాలో బీసీల సంఖ్యను బట్టి చట్టసభల్లో, విద్యా, ఉద్యోగాల్లో 42% రిజర్వేషన్లను కల్పించాలని శాసనమండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పాలన అంతా పలాయనం చిత్తగించడమేనని ధ్వజమెత్తారు. మొత్తం ఐదు బడ్జెట్లలో ఇప్పటికే రెండు బడ్జెట్లు ప్రవేశపెట్టారని, అయినా బీసీలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చ లేదని విమర్శించారు. అసెంబ్లీలో బీసీ బిల్లులకు ఆమోదం పొంది 100 రోజులైనా ఉలుకు పలుకు లేకుండా పోయిందని మండిపడ్డారు. చట్టబద్ధంగా బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించకపోతే, జరగబోయే పరిణామాలకు కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు.

## ఎక్స్ అకౌంట్ ను బ్లాక్ చేయమని చెప్పాలే..



మన సాక్షి గొంతుక డెస్క్ ఎక్స్ ఆరోపణలను భారత ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. రాయిటర్స్ ఎక్స్ ఖాతాను బ్యాన్ చేయాలని సదరు సంస్థను మేం ఆదేశించలేదని క్లారిటీ ఇచ్చింది ఇండియన్ గవర్నమెంట్. ఇదిలా ఉండగానే తాజాగా భారత ప్రభుత్వంపై ఎక్స్ మరోసారి సంచలన ఆరోపణలు చేసింది. 2025, జూలై 3న అంతర్జాతీయ వార్తా సంస్థ రాయిటర్స్‌తో సహా 2,355 ఖాతాలను గంటలోపు బ్లాక్ చేయాలని భారత ప్రభుత్వం ఆదేశించిందని ఎక్స్ ఆరోపించింది. ఎటువంటి కారణం లేకుండానే ఆ ఖాతాలను నిషేధించాలని ప్రభుత్వం ఆదేశించిందని పేర్కొంది ఎక్స్. భారత ప్రభుత్వ ప్రెస్ సెన్సార్‌షిప్?పై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నామంది ఎక్స్. ఈ క్రమంలో ఎక్స్ ఆరోపణలను భారత ప్రభుత్వం తోసిపుచ్చింది. రాయిటర్స్‌తో సహా ఏ ఎక్స్ అకౌంట్?ను బ్లాక్ చేయమని ఆదేశించలేదని క్లారిటీ ఇచ్చింది.

## గాల్లో ఎగిరే టాక్సీలు...

### ఇంధనం తో డ్రైవర్ తో పనిలేదు..




మన సాక్షి గొంతుక డెస్క్ వాస్తవానికి విమానాన్ని కనిపెట్టిన తొలి రోజుల్లో ఎవరూ కూడా ఈ స్థాయిలో ఏవియేషన్ రంగం డెవలప్ అవుతుందని ఊహించలేదు. అయితే ప్రపంచీకరణ తర్వాత ఒక్కసారిగా విమాన యాన రంగం విపరీతమైన అభివృద్ధిని సొంతం చేసుకుంది. ఈ రంగంలో పెద్ద పెద్ద సంస్థలు లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టడంతో ఒక్కసారిగా ఈ రంగం ముఖచిత్రం పూర్తిగా మారిపోయిందివచ్చే ఏడాదిలో డ్రైవర్ లెస్ ఎలక్ట్రిక్ ఎయిర్ టాక్సీ అందుబాటులోకి వస్తుందని తెలుస్తోంది. అమెరికా దేశానికి చెందిన ఎలక్ట్రిక్ ఎయిర్ టాక్సీ సంస్థ ఆర్చర్ ఏవియేషన్ వీటిని తయారు చేసింది. వీటిల్లో సామాన్య ప్రజలు కూడా ప్రయాణించే అవకాశం ఉంటుందని.. చార్జీలు కూడా అందుబాటులోనే ఉంటాయని అంతర్జాతీయ మీడియా చెబుతోంది.

## శ్రీశైలం డ్యామ్ గేట్లు ఎత్తివేత...



మన సాక్షి గొంతుక డెస్క్ వరద ఉధృతి పెరగడంతో శ్రీశైలం జలాశయం నిండుకుండలా మారింది. ఈ నేపథ్యంలో గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు అధికారులు. ఈ కార్యక్రమంలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తో పాటు మంత్రి నిమ్మల రామానాయుడు, స్థానిక నేతలు పాల్గొన్నారు. ముందుగా కృష్ణమ్మ కు జల హారతి ఇచ్చి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం 4 గేట్లను ఎత్తి నీటిని విడుదల చేశారు.

## విశాఖకు మరో ప్రముఖ ఐటీ దిగ్గజం..

### ఐదేళ్లలో 10వేల ఉద్యోగాలు

మన సాక్షి గొంతుక డెస్క్ విశాఖ వేదికగా మరో దిగ్గజ ఐటీ సంస్థ భారీ క్యాంపస్ ను ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చింది. ఈ కీలక ఒప్పందం ద్వారా రానున్న ఐదేళ్లలో 10,000 మందికి పైగా నాణ్యమైన ఉద్యోగాలు లభించనున్నాయని మంత్రి నారా లోకేష్ ప్రకటించారు.






## జిల్లాలకే ఉచిత బస్సు ప్రయాణం..

మన సాక్షి గొంతుక డెస్క్ . రాష్ట్రంలోని మహిళలు అందరికీ ఆగస్టు 15వ తేదీ నుంచి ఫ్రీ బస్సు ప్రయాణ సదుపాయం కల్పిస్తామని అన్నారు. అయితే, దీనికి షరతులు వర్తిస్తాయని కూడా చెప్పుకొచ్చారు. ఏ జిల్లాకు చెందిన మహిళలు ఆ జిల్లా వరకే ఉచితంగా తిరిగే అవకాశం ఉందని తేల్చి చెప్పారు. ఈ ఫ్రీ బస్సు కేవలం జిల్లాకే పరిమితమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టత ఇచ్చారు.



## అందరు దైవ భక్తి కలిగి ఉండాలి

ఖిల్లా ఘనపూర్ మండల్ జులై 8(మన సాక్షి గొంతు క ):వనపర్తి జిల్లా ఖిల్లా ఘనపూర్. మండల్ కేంద్రం లో బజారు ఆంజనేయ స్వామి దేవాలయం లో ఓం కారం 42 వ వారం భక్తులు గ్రామ పెద్దలు దిగ్విజయం గా జరుపుకున్నారు కార్యక్రమం లో శ్రీనివాసులు గోపాల్ నర్సింహా చెన్న కేశవ్ బెస్త శ్రీను లక్ష్మణ్ పోయికాడి శ్రీనివాసులు కుసుమ తదితరులు పాల్గొన్నారు.



## వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలు

ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధిముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలు నిర్వహించారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూబి 2004లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి అనేక సంస్కరణలు చేసి పేద బీద మధ్యతరగతి ప్రజల అభివృద్ధి లక్ష్యంగా ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిన మహనీయుడు వైయస్ అన్నారుపేదవారికి పెద్దపెద్ద చదువులు చదవడం అంటే అప్పట్లో చాలా ఇబ్బందులు పడేవారు కానీ వైయస్సార్ ఇంజనీరింగ్ మరియు మెడిసిన్ లాంటి పెద్ద పెద్ద చదువులను కూడా ఫీజు రియంబర్స్మెంట్ ద్వారా అందించి వారి ఉన్నత చదువుకులకు ఎంతో తోడ్పడ్డారు అన్నారు హైదరాబాద్ కి ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ మరియు ఔటర్ రింగ్ రోడ్ ఎన్నో ఐటి పరిశ్రమలను స్థాపించి హైదరాబాదును అభివృద్ధిలో మరో స్థాయికి తీసుకెళ్లారు అన్నారుబివారు భౌతికంగా మన మధ్య లేకున్నా వారు అందించిన పథకాలు వారు చేసిన అభివృద్ధి చిరకాలం ప్రజల మనసులో ఉంటుంది అని కొనియాడారుఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజ్జల రాజు జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామస్థాయి నాయకులు యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ నాయకులు కార్యకర్తలు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు




## స్వామివారికి ఘనంగా అష్టదళ పాద పద్మారాధన పూజ

స్టేషన్ ఘన్‌పూర్/ చిల్పూరు, జూలై 08, (మనసాక్షి గొంతుక ): చిలుపూరు గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి వారికి అష్టదళ పాద పద్మారాధన పూజ బంగారు పద్మాలతో మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు కిరణ్మయి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ పట్టణాలు, గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని మంత్ర ముగ్ధులయ్యారు. ఈకార్యక్రమంలో ఈవో లక్ష్మీ ప్రసన్న, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు, సిబ్బంది, అర్చకులు బి రవీందర్ శర్మ, సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కమర్షియల్ టాటా ఏసీ లో కొత్తగా ప్రో వెహికల్..




మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జులై 8 హైదరాబాద్ టాటా గ్రూప్ ఆఫ్ కమర్షియల్ వెహికల్ లో కొత్తగా టాటా ప్రో వెహికల్ ఈరోజు శంషాబాద్ లో లాంచ్ చేశారు. ఇందులో ప్రత్యేకత ఏవి బ్యాటరీ కి సంబంధించింది మరియు సిఎన్ జి గ్యాస్ అలాగే పెట్రోల్ కు సంబంధించిన మూడు రకాల వాహనాలను మంగళవారం లాంచ్ చేశారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ టాటా కమర్షియల్ లో ఎన్ని రకాల వాహనాలు తీసుకువచ్చిన కస్టమర్ నుండి మంచి స్పందన రావడం అందుకు తగ్గ ఆదాయం కస్టమర్ కు కలగడం వలన సరికొత్త వెహికల్ తీసుకురావాలనే ఆలోచనతో ఈ మూడు వెహికల్స్ మార్కెట్లోకి విడుదల చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కొత్త మూడు రకాల వెహికల్స్ చూడడానికి వందలాదిమంది వినియోగదారులు తరలివచ్చారు.

# బాలానగర్ పోలీస్ స్టేషన్ పరధిలోని రౌడీ షీటర్లకి ఏసీపీ కౌన్సెలింగ్.



మన సాక్షి గొంతుక జూలై 8మేడ్చల్ మల్కాజ్గిరి ప్రతినిధి బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు మంగళవారం బాలానగర్ ఏసీపీ పి. నరేష్ రెడ్డి, సీఐ నర్సింహ రాజు తోకలసి కౌన్సెలింగ్ ఇచ్చారు. రానున్న బోనాలు వేడుకల దృష్టిలో ఉంచుకొని బాలానగర్ పోలీస్ స్టేషన్ పరధిలో ఉన్న 8 మంది రౌడీషీటర్లకు సస్పెక్ట్ షీటర్లకు బాలానగర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందని ఏసిపి నరేష్ రెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్ల కదలికలను ఎప్పటికప్పుడు గుర్తిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా వీరిపై పోలీసు నిఘా కూడా ఉందని పేర్కొన్నారు. వచ్చే బోనాలు పండుగ వేడుకలలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే వారిపై పీడీ యాక్ట్ పెట్టి జైలుకు తరలిస్తామని హెచ్చరించారు. గతంలో నేరాలకు పాల్పడిన వారు నేర ప్రవృత్తిని వీడి సమాజంలో మంచి నడవడికతో కొనసాగాలని, హుందాగా జీవించాలని సూచించారు. నేరస్తుల తొందరపాటులో నేరాలు చేసినా వారి కుటుంబ సభ్యులు సమాజంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. నేరాలకు దూరంగా ఉంటూ మంచి ప్రవర్తన కలిగి ఉండే వారిపై షీట్ ఎత్తివేసే అవకాశం ఉందని ఆఫర్ ఇచ్చారు, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మారండని రౌడీ షీటర్లకు ఏసీపీ హితవు పలికారు. ఎస్ఐలు సరళ, వినోద్ కుమార్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.




## నేడే లాటరీ ద్వారా డబుల్ బెడ్రూం ఇండ్ల కేటాయింపు

### మందమర్రి ఎమ్మార్వో సతీష్ కుమార్

మన సాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్ జులై 08. డబుల్ బెడ్రూం ఇండ్ల లబ్ధిదారులకు నేడు రామకృష్ణాపూర్ లోని ఆర్కెసివోఏ క్లబ్ లో లాటరీ ద్వారా ఇండ్ల కేటాయింపు జరుగుతుందని మందమర్రి తహసిల్దార్ సతీష్ కుమార్ తెలిపారు. లాటరీ నిర్వహించే క్లబ్ ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం మాట్లాడుతూ... 286 ఇండ్లకు గాను 230 ఇండ్లకు ఆర్డీవో సమక్షంలో లాటరీ తీయబడునని, లబ్ధిదారులు మున్సిపల్ కార్యాలయం నుండి పంపిణీ చేసిన అర్హత గల స్లిప్ తో పాటు ప్రభుత్వం నుండి గుర్తింపు పొందిన ధృవీకరణ పత్రం తమ వెంట తీసుకురావాలని కోరారు. ఇండ్ల కేటాయింపులో అలాంటి అవకతవకలు లేకుండా పారదర్శకంగా జరుగుతుందని, హాల్ లోకి లబ్ధిదారులకు మాత్రమే ప్రవేశం ఉంటుందని పేర్కొన్నారు. ఒకవేళ లబ్ధిదారులు అందుబాటులో లేని పక్షంలో రేషన్ కార్డులో ఉన్న సభ్యుల్లో ఒకరికి ప్రవేశానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. లాటరీ నిర్వహించే సమయంలో పట్టణ పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు తెలియజేశారు. ఆయన వెంట మున్సిపల్ కమీషనర్ రాజు, పట్టణ ఎస్సై రాజశేఖర్ ఉన్నారు.

## మొక్కుబడి తీర్చుకున్న వేటూరి సత్యనారాయణ



మన సాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్ జూలై 08మాజీ ప్రభుత్వ విప్, మందమర్రి నేత నల్లాల ఓదెలు ఇటీవల అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందిన విషయం అందరికీ తెలిసిందే. ప్రస్తుతం ఆయన పూర్తిగా కోలుకొని ఆరోగ్యంగా స్వస్థలమైన మందమర్రికి చేరుకున్నారు.ఈ సందర్భంగా ఓదెలు త్వరగా కోలుకోవాలని కోరాగట్టు అంజనేయ స్వామికి మొక్కుబడి పెట్టిన వేటూరి సత్యనారాయణ తన మొక్కుబడిని నెరవేర్చుకున్నారు. ఓదెలు ఆరోగ్యంగా తిరిగి వచ్చారని తెలుసుకున్న వెంటనే, వేటూరి సత్యనారాయణ మంగళవారం కోరగట్టు ఆంజనేయ స్వామి ఆలయంలో "ఓదెన్న " పేరిట ప్రత్యేక అర్చనలు నిర్వహించి మొక్కుబడి తీర్చుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, "మనసారా మొక్కుకున్న మొక్కుబడి తీర్చుకోవడం అనేది భక్తికి నిదర్శనం. ఓదెలు శీఘ్రంగా కోలుకోవడంలో ఆంజనేయ స్వామి కరుణ ఉందని నేను నమ్ముతాను," అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్టూరు సత్యనారాయణ,నారా లింగన్న, ముంజం నరసయ్య, జెర్రిగల రవి, బండారు సత్యనారాయణ, వాసాల శంకరి,సంఘీ సంతోష్, ఏర్పుల రవి, ఆగునూరి పోశం, తుంగపిండి శంకర్, తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా వైయస్సార్ 76వ జయంతి వేడుక

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం 08 జులై: మన సాక్షి గొంతుకజగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన దివాంగత నేత తరాలు మారిన మరుపురాని మహానేత తెలుగు రాష్ట్రాల గుండె చప్పుడు అయిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 16వ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వైఎస్ రాజశేఖరరెడ్డి 76 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రాజశేఖర్ రెడ్డి చేసిన ఎన్నో సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ భీమా సంతోష్ మాజీ సర్పంచులు చిర్ర గంగాధర్ రేవెళ్ళ సత్యనారాయణ గౌడ్ సరసాని తిరుపతి రెడ్డి ఇర్నల రాజేశ్వర్ రావు మాజీ ఎంపీటీసీ సభ్యులు దాసరి తిరుపతి గౌడ్ మాజీ ఉపసర్పంచ్ కొండ వెంకటేష్ గౌడ్ నాయకులు రాపల్లి గంగన్న కొంద్ర గంగారెడ్డి జేరిపోతుల కొమురయ్య చెవులమద్ది గంగాధర్ కసారపు ప్రవీణ్ గౌడ్ కంది వెంకటేష్ జేరిపోతుల రాజేష్ ఎండి మజ్జు ఓర్సు విజయ్ చెవులమద్ది గంగమల్లు రామన్న కొమురయ్య సట్టా ఎల్లయ్యా నేరెళ్ళ దేవేందర్ గౌడ్ గడప రవి నేరెళ్ళ మహేష్ రవి కట్ట లక్మన్ నక్క రాజయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.



## 25 లక్షల వ్యాయంతో రోడ్డు పనుల భూమి పూజ ....

మన సాక్షి గొంతుక /కుత్బుల్లాపూర్ నియోజకవర్గం/బాచుపల్లి/తెలంగాణ క్రైమ్ బ్యూరో చీఫ్ పెల్లిమెల్లి సురేష్ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 1వ డివిజన్ పరిధిలోని బాచుపల్లి క్రాంతి నగర్ కాలనీలో ఎన్నో ఏండ్ల నిరీక్షణ అనంతరం 25 లక్షల వ్యయంతో రోడ్ నెంబర్ 1,3,7 సీసీ రోడ్డు పనులకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలను హనుమంత్ రెడ్డి,నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలను రాజశేఖర్ రెడ్డి,1వ డివిజన్ అధ్యక్షులు రాజిరెడ్డి,క్రాంతి నగర్ కాలనీ వైస్ చైర్మన్ జీవీ రెడ్డి,ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్,1వడివిజన్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గంజి ప్రభాకర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పద్మారావు,క్రాంతి నగర్ కాలనీ వాసులు గంజి కోటేశ్వరరావు,జీవన్ రెడ్డి,గొల్ల నర్సింలు,రాఘవేందర్ రెడ్డి, బుగ్గారెడ్డి,రాజా సూర,నరేష్,శ్రీకాంత్ రెడ్డి,కృష్ణవంశీ,శ్రీధర్,వంశి రెడ్డి,జగన్ రెడ్డి,అఖిల్,ఆకాష్, సాగర్ రెడ్డి,అన్వేష్‌రెడ్డి,తోటహరిబాబు,కిషోర్,నవీన్,సతీష్,శ్రీనివాస్,అపర్ణ,రాణి,రమ,నందిని,సుగ్యాని,అంజలి తదితరులు పాల్గొన్నారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం 09
జులై 2025

# ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్, జూలై 08. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ మహానేత స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని క్యాతన్ పల్లి మున్సిపాలిటీ సూపర్ బజార్ సెంటర్ లోని కాంగ్రెస్ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు పల్లె రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వైయస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా పల్లె రాజు మాట్లాడుతూ.... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ 2004 సంవత్సరంలో కాంగ్రెస్ ను అధికారంలో నిలిపి ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధికి సంక్షేమా నికి నిదర్శనమైన పథకాలను ప్రవేశపెట్టారు. రైతులకు ఉచిత కరెంటు, ఆపదకాలంలో వున్నవారికి 108 వాహనాలు, పేదల ఆరోగ్యానికి ఆరోగ్యశ్రీ, ఇండ్లు లేని నిరుపేదలుకు ఇందిరమ్మ ఇల్లు, ప్రభుత్వం పథకాలు ప్రజలకు చేరవేసి వారధి మీసేవ, భూములపైన సమగ్ర సర్వే చేయించి తీసుకొచ్చిన ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ ఆర్ ఓ ఆర్ చట్టం ఇలాంటి ఎన్నో పథకాలను భావితరాల భవిష్యత్తుకు బాటలు వేసి,అమలు చేసిన గొప్ప నేత అని కొనియాడారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి నీటిపారుదలపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి తెలంగాణలో ప్రాణహిత చేవెళ్ల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ కు శంకుస్థాపన చేశారన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వము దాన్ని పక్కన పెట్టకపోతే ఈ రోజు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పూర్తిగా సస్యశ్యామలమై ఉండేదని వైయస్సార్ దార్శనికతను కొనియాడారు. మంచిర్యాల నడిబొడ్డున ఉన్న ఎల్లంపల్లి ప్రాజెక్టు వైఎస్ఆర్ హయాంలోనే నిర్మించిందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బత్తుల వేణు, బుడిగ శ్రీనివాస్, గోపతి బానేష్,గోపు రాజం,రామ కృష్ణ,బొద్దుల ప్రేమ్ సాగర్,పసరకొండ కృష్ణ,గోళ్ళ మల్లేష్,రామ్ సాయి,రవీందర్,గూడ సత్తయ్య, లచ్చులు, మహిళ నాయకురాళ్లు పందుల సునీత, కమల,జాలిగపు రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ సేవలు మరువలేనివి: దేప భాస్కర్ రెడ్డి

## డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా ఘన నివాళి



మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లామహేశ్వరం నియోజకవర్గం రామకృష్ణాపురం డివిజన్ చిత్రలేఅవుట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు అర్పించి ఘనంగా నివాళులు సమర్పించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దేప భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ:-ప్రజాసేవకు తన జీవితాన్ని అంకితం చేసిన నిస్వార్థ నేతల్లో వైఎస్సార్ అగ్రగణ్యులు.మండు వేసవికైనా లెక్కచేయకుండా పాదయాత్ర చేసి రాష్ట్రానికి అభివృద్ధిని,కాంగ్రెస్ పార్టీకి తిరిగి అధికారాన్ని తీసుకొచ్చారు.ఆయన పేరు గుర్తుకు రాగానే మనకెదురవ్వేది పంచెకట్టు,అది ఆయన తెలుగు సంప్రదాయాల పట్ల ఉన్న గౌరవానికి నిలువెత్తు చిహ్నం.రాజకీయాల్లోకి అడుగుపెట్టినప్పటి నుంచీ పంచెకట్టును తన దైన డ్రెస్ కోడ్‌గా మార్చుకున్నారు.పేదల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమించిన నేత ఆయన,అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ సేవలు మరువలేనివి



మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలంలోని నాగారం గ్రామపంచాయతీ చిత్రలేఅవుట్‌లో దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి 76వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆవుల యాదయ్య ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆవుల యాదయ్య మాట్లాడుతూ:-ప్రజాసేవకు తన రాజకీయ జీవితాన్ని అంకితం చేసిన నిస్వార్థ నాయకుల్లో వైఎస్సార్ అగ్రగణ్యుడు అని కొనియాడారు.రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి నడిపించిన ధీశాలి ఆయనేనని,కాంగ్రెస్ పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకురావడంలో ఆయన పాత్ర మరువలేనిదని చెప్పారు.పంచె కట్టే ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఇచ్చిందని అన్నారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండల సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర నవీన్ కుమార్,డబ్బుగూడ గ్రామ శాఖ అధ్యక్షులు బొర్రా దయాకర్,మాణిక్యమగూడ ఇంద్రమ్మ కమిటీ అధ్యక్షులు బొడ్డుమని దావీదు,కమ్మరి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



## నారీమల్ల వెంకటమ్మ పార్థివ దేహానికిపూలమాలవేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన మలిదశ

# ఉద్యమకారుడు వర్ర వెంకటరెడ్డి

మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జునసాగర్ నియోజకవర్గం నాగార్జునసాగర్ నియోజకవర్గం హాలియా మున్సిపాలిటీ స్థానిక 3 వ వార్డు వాస్తవ్యులు నారీమల్ల శివ మాతృమూర్తి ఐన నారీమల్ల వెంకటమ్మ తెల్లవారుజామున సుమారు 5:00 గంటలకు స్వర్గస్తులయ్యారని తెలియజేయడానికి చింతిస్తూ వారి స్వగృహంలో (ఎస్సీ కాలనీలో)కీర్తిశేషులు నారీమల్ల వెంకటమ్మ పార్థివ దేహానికి పూలమాలవేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు వర్ర వెంకటరెడ్డి మరియు కామెర్ల పాపయ్య, నారిమల్ల ప్రభాకర్



# ముస్తాబాద్ మండల్

# బి ఆర్ ఎస్ పార్టీ ప్రెస్ మీట్

ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధిరాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో కేంద్రంలో ప్రెస్ మీట్ నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొంపేల్లి సురేందర్ రావు సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి , జిల్లా మాజీ కో ఆప్షన్ సభ్యులు సర్వర్ పాషా, మాజీ సెస్ డైరెక్టర్ కొమ్ము బాలయ్య, బీఆర్ఎస్ ముస్తాబాద్ పట్టణ అధ్యక్షులు ఎద్దండి నరసింహారెడ్డి, ముస్తాబాద్ మండల మాజీ కో అప్షన్ మెంబర్ అన్వర్, ముస్తాబాద్ మాజీ పట్టణ అధ్యక్షులు గూడూరి భరత్ పాల్గొన్నారు భోంపెల్లి సురేందర్ రావు మాట్లాడుతూనోటికొచ్చిన హామీలు, నోటికి వచ్చిన వాగ్దానాలు, 420 హామీలు, వంద రోజుల్లో ఆరు గ్యారంటీల అమలు నెరవేర్చలేకపోయారు ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీల అమలుకు మాది గ్యారంటీ అని బాండ్ పేపర్ మీద రాసి గద్దెనెక్కి 18 నెలల తర్వాత కూడా ఒక్కటంటే ఒక్క హామీని కూడా రేంత్ రెడ్డి సర్కార్ నెరవేర్చలేకపోయారుఈ రాష్ట్రంలో ప్రజా పాలన పేరుతో పాలిస్తున్న ప్రభుత్వం, ఇది ప్రజా పాలన “కాదు ప్రజా వంఛన” ప్రభుత్వం – రైతులకు ఎన్నికల ముందు 15 వేల ఇస్తామన్న రైతు భరోసాను 12 వేలకు కుదించడం ప్రజావంచన కాదా! కౌలు రైతుకు ఇస్తామన్న రైతు భరోసా ఎక్కడ? ప్రతి క్వింటాలకు ఇస్తామన్నా 500 బోనస్ ను బోగస్ చేసింది – ప్రజా వంచన కదా! మహాలక్ష్మి స్కీం క్రింద ప్రతి గృహిణికి ఇస్తానన్న 2500 రూపాయలు సంగతేంటి?6 గ్యారంటీలు 420 హామీలతో అధికారంలోకి వచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ మీరు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ముస్తాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుంది.మీరు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదు కాబట్టిరేపు జరిగబోయే స్థానిక ఎన్నికలకు ఊరూరా ఇంటింటికి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతాం, అప్పుడు ప్రజలే తగిన బుద్ధి చెబుతారు మీ ప్రభుత్వనికి



# ఘనంగా పుట్టినరోజు వేడుకలు

మన సాక్షి గొంతుక ప్రతి నిధి లింగారెడ్డి నక్కల లింగారెడ్డి నాగార్జున సాగర్ నియోజకవర్గంనల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం హాలియా మున్సిపాలిటీ పుర ప్రముఖులు మాధవరం నరేందర్ రావు పుట్టినరోజు సందర్భంగా వారి జన్మదిన వేడుకలు తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు వర్ర వెంకటరెడ్డి స్వగృహంలో ఘనంగా నిర్వహించి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన హాలియా మున్సిపాలిటీ పుర ప్రముఖులు చెరువుపల్లి ముత్యాలు, బందిలి పెద్ద సైదులు, గోపిశెట్టి సైదులు

## ఆవులు, గేదేలు ఉన్న యజమానులకు

# రామకృష్ణాపూర్ పోలీసుల విజ్ఞప్తి




మన సాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్, జూలై 08. రామకృష్ణాపూర్ లోని పశువుల యజామానులను ఉద్దేశించి ఎస్సై రాజశేఖర్ మాట్లాడుతూ... పట్టణంలో చాలా ఏరియాల్లో ముఖ్యంగా రోడ్ల మీద ప్రధాన కూడలి లలో పశువులు (ఆవులు, గేదేలు) రోడ్ల మీద ఉండటం, అవి హఠత్తుగా వాహనాల మీదకు పాదాచారుల మీదకు పరుగెత్తుకు రావడం వలన ఊహించనీ ప్రమాదాలు జరుగుతున్నాయని, ఈ ప్రమాదల వలన మనుషులతో పాటుగా ఒక్కోసారి పశువులు కూడ ప్రమాదాల బారినపడుతున్నాయనీ, కోన్ని సందర్భాల్లో ఆస్తినష్టం ప్రాణనష్టం కూడ జరుగుతుందన్నారు పట్టణంలో గల పశువుల యజమానులు తప్పనిసరిగా తమ తమ (ఆవులు, గేదలను) రోడ్ల మీదకు రానివ్వకుండా, వాటినీ పశువుల కొట్టము లలో లేదా మీ ఇండ్లలో వాటికోసం ఏర్పాటు చేసిన ప్రదేశంలో జాగ్రత్తగా ఉంచుతూ వాటిని ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు. లేనిపక్షంలో చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## వైయస్ రాజశేఖర్ రెడ్డి కి నివాళులర్పించిన..

# పారిజాత నరసింహారెడ్డి



మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం జెల్ పల్లి లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జయంతి సందర్భంగా బడంగ్ పేట్ మున్సిపల్ పరిధిలోని అల్మాస్ గూడ వైఎస్ఆర్ పార్క్ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పలువురు కాంగ్రెస్ నాయకులతో కలిసి హాజరై డాక్టర్ వైయస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వైయస్ఆర్ అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి రాష్ట్ర ప్రజల గుండెల్లో నిలిచిపోయారని కొనియాడారు. 108, ఆరోగ్య శ్రీ లాంటి ఎన్నో పథకాల రూపకల్పన చేసి పేద ప్రజలకు సేవ చేసిన ఘనత ఆ మహనీయుడు డా. వైఎస్ఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## లిల్లీపూర్ గ్రామంలో వైఎస్సార్ జయంతి వేడుకల్లో:మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యాదయ్య,

మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం లిల్లీపూర్ గ్రామంలో దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని పురస్కరించుకొని ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా డా.వైఎస్సార్ కి దుబ్బచెర్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అల్లం బాల్ రెడ్డి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యాదయ్య,విజయ్ రెడ్డి, సంజీవరెడ్డి,సుధాకర్,రాజు,మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గొల్లూరి రాజు,బొల్లు కుమార్ యాదవ్,పాపయ్య మరియు అనేక మంది కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# జన హృదయ విజేత, సంక్షేమ ప్రదాత...

మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండల కేంద్రంలో...మహానాయకుడికి మా ఘన నివాళు లు...ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి మాజీ వైస్ ఎంపీపీ శమంత ప్రభాకర్ రెడ్డి మండల్ కోఆర్డినేటర్ అఫ్జల్ బేగ్. బీసీ సెల్ అధ్యక్షులు సరికొండ జగన్. మాజీ వార్డు సభ్యులు గుండ్ర సుధాకర్ రెడ్డి. సురసాని రాంరెడ్డి. మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ప్రశాంత్. పుష్ప దర్శన్. మాజీ ఎంపిటిసి సరికొండ పాండు. మండల్ మైనార్టీ సీనియర్ నాయకులు మోహిన్. మండల్ వైస్ ప్రెసిడెంట్ అజీజ్. సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి పాండురంగారెడ్డి, పాండు గౌడ్, వరికుప్పల బాబు, శ్రీనివాస్ గౌడ్,నవీన్ కుమార్ ఫయాజు,మోటెరమేష్,గ్రామ శాఖ అధ్యక్షులు పెరమల శేఖర్, గాదె కుమార్, యాదగిరి,పాముల కృష్ణ,ఎడ్ల కృష్ణ, జగదీష్ కురుమ. చిందం శ్రీకాంత్,నయ్యుము, తదితరులు పాల్గొన్నారు

# వైయస్సార్ కీ నివాళులర్పించిన సుగుణ రెడ్డి



మన సాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మందమాల్లమ్మ చౌ రస్తా లో దివంగత మాజీ ముఖ్య మంత్రిస్వర్గీయ డాక్టర్ వైస్ రాజశేఖర్ రెడ్డి జేయంతి సందర్బంగా అ మహనీయునికి గణనివాళ్లు అర్పించిన టీపీసీసీ తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డిమరియు కాంటెస్టెడ్ కార్పొరేటర్ లు సోమా భూపాల్ రెడ్డి, తెలంగాణరాష్ట్ర యూత కాంగ్రెస్ సెక్రటరీ సామిడి చరణ్ రెడ్డి, గుమ్మల్ల,రవీందర్ రెడ్డి అరుణ,అలె శ్రీనివాస్, మహిళా విభాగం బి బ్లాక్ ప్రెసిడెంట్, భవన%శీ% పద్మారెడ్డి మహిళా విభాగం మహేశ్వర%శీ% నియోజకవర్గం జనరల్ సెక్రటరీ సుగుణమ్మ, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ రేణుక, చారి,రవీందర్, తదితరులు పాల్గొన్నారు

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి
గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ







# మీకు అండగా నేనుంటా..

## టిఎస్ఎస్ఓ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు.. చిక్కిరి శ్రీకాంత్

మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం మహేశ్వరం మండల కేంద్రంలో.. టి ఎస్ ఎస్ ఓ రాష్ట్ర అధ్యక్షులు, వ్యవస్థాపకులు, ఆదేశాల మేరకు ఉన్నటువంటి శ్రీ శారద ఒకేషనల్ జూనియర్ కాలేజ్ నీ సందర్శించిన.. టి ఎస్ ఎస్ ఓ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిక్కిరి శ్రీకాంత్ సందర్శించి. విద్యార్థిని విద్యార్థులతో ల్యాబ్ టెక్నీషియన్స్, నర్సింగ్ కోర్స్, కంప్యూటర్ మరియు సైన్స్, ఏ విధంగా నడుస్తున్నాయని విద్యార్థులను అడిగి తెలుసుకోవడం జరిగింది శ్రీ శారద ఒకేషనల్ జూనియర్ కాలేజ్ , కరస్పాండెంట్ :- పి శివకుమార్ మొట్టమొదటిసారిగా కాలేజీకి విచ్చేసిన సందర్భంగా.. విద్యార్థులతో పాటు పి శివకుమార్ చిక్కిరి శ్రీకాంత్ ని ఘనంగా సన్మానించడం జరిగింది



# అంగన్వాడిలో పలకలు, పండ్లు పంపిణీ


## వైయస్ జగన్ వీర అభిమాని బొడ్డు ప్రవీణ్..



మన సాక్షి గొంతుక/ బచ్చన్నపేట/ జనగామ జిల్లా:మంగళవారం రోజున జనగామ జిల్లా కేంద్రంలో ఘనంగా వైయస్సార్ జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా వైయస్సార్ విగ్రహానికి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ జగన్ మోహన్ రెడ్డి అభిమాని బొడ్డు ప్రవీణ్ పూలమాలలు వేసి ఘననివాళు లర్పించారు.బచ్చన్నపేట మండలంలో కేసిరెడ్డిపల్లి, బండా నాగారం గ్రామాలలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ మహానేత స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని పురస్కరించుకొని అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు పలకలు, పండ్లు అందించి, కేక్ కట్ చేసి ఘనంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో యాసరపు కరుణాకర్, జరిపోతుల శ్యామ్, తాంద్ర నవీన్, తాంద్ర నవీన్ కుమార్, గణిపాక గణేష్, ఎర్రవెల్లి సుధాకర్, ఎర్రవెల్లి అజయ్, పసుల అరుణ్, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మహానేత జయంతి వేడుకలు

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి



దివంగత వై ఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా బచ్చన్నపేట మండలం తమ్మడపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి చిత్రపటానికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు ,పెన్నులు పెన్సిల్స్ ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ వైయస్సార్ మహనీయుడు అని పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించిన గొప్ప నేత అని కొనియాడారు. వారి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేయడం జరిగిందని, ఆ తర్వాత మళ్లీ సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమానికి కృషి చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, కొడవటూరు డైరెక్టర్ కాశిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ,యూత్ అధ్యక్షుడు దొమ్మాట చందు ,మేకల రమేష్, పిడుగు యాదగిరి ,కుడుదల ఎల్లయ్య ,బాదం కిష్టయ్య ,అబ్బసా ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ను సంస్థాగతంగా బలోపేతం చేద్దాం



మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడమే ముఖ్యలక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని తుక్కుగూడ మున్సిపాలిటీ సంస్థాగత ఎన్నికల సమన్వయకర్త, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి అన్నారు.మంగళవారం తుక్కుగూడ మున్సిపాలిటీ కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కెఎల్ఆర్ ఆదేశాల మేరకు మహిళలు, యువతకు పార్టీలో సముచిత ప్రాధాన్యత కల్పిస్తూ,వార్డు కమిటీలు,అనుబంధ విభాగాలు,ఇందిరమ్మ కమిటీలు వంటి శ్రేణుల నియామకాన్ని వేగంగా పూర్తి చేయాలని సూచించారు.పార్టీ కోసం శ్రమించిన వారికి ప్రాధాన్యత ఇస్తామని,వారికి గుర్తింపు లభిస్తుందని భరోసా ఇచ్చారు.గత ప్రభుత్వంలో చోటుచేసుకున్న ఆర్థిక విధ్వంసం,అవినీతి,ప్రజా ధన దోపిడీ వంటి అంశాలను బహిరంగపరచడమే కాకుండా,కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చక్కగా తెలియజేసే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు.ముఖ్యంగా గడపగడపకు కాంగ్రెస్ సంక్షేమ పథకాలను వివరించాల్సిన అవసరం ఉందన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న ముఖ్య పథకాలు:మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం,ఆరోగ్యశ్రీ సేవలు రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంపు,ఇందిరమ్మ ఇళ్ల మంజూరు,రేషన్ కార్డుల పంపిణీ,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్,రూ. 500కే వంట గ్యాస్,రైతుల రుణమాఫీ,రైతు భరోసా,బీసీ కుల గణన,ఎస్సీ వర్గీకరణ,ఉద్యోగాల భర్తీకి టీఎస్‌పీఎస్సీద్వారా నోటిఫికేషన్లు,మహిళా సంఘాల కోసం ప్రత్యేక తోడ్పాటులు,ఈ సమావేశంలో మున్సిపాలిటీ మాజీ వైస్‌ఛైర్మన్ భవాని వెంకట్ రెడ్డి,రాష్ట్ర నాయకులు జానకిరాం, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శివగల్ల,యాదయ్య,బోద పాండురంగా రెడ్డి,కోటగళ్ల రాజ్ కుమార్,నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు సమంతా,బాస్కర్ రెడ్డి,ఎలగొండి పద్మ,మాజీ కౌన్సిలర్ కొండల్ యాదవ్,నాగిల్ల శేఖర్, శేకర్ రెడ్డి, శ్రీదర్ గౌడ్,మజర్ బాయి,అబ్దుల్ రహూప్, రవికుమార్,ఫైజల్ ఖాద్రీ,కప్పల రాజ్,అస్మా, అనీస్, నసీమ్,షెహనాజ్, సారా,బాదర్ ఉన్నీస,షకీర, హసీయ,ఫరీదా,కతీజ,అమ్జద్,నవీన్ గౌడ్,నియాజ్ తదితర నాయకులు పాల్గొన్నారు.కప్పాటి పాండురంగా రెడ్డిరంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్,తుక్కుగూడ మున్సిపాలిటీ పార్టీ సంస్థాగత ఎన్నికల సమన్వయకర్త

# తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని సంతకం డాక్టర్ వైయస్సార్



మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్ప్రజా సంక్షేమానికి కొత్త నిర్వచనం ఇచ్చి,పేదవాడి జీవితానికి భరోసా ఇచ్చి,తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని సంతకం చేసిన డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా నేడు మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిరియాల వెంకట రమణ గుప్త, మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈసందర్భంగా మాట్లాడుతూ రైతుల అభ్యున్నతి,పేదల సంక్షేమం,మహిళా సాధికారత,విద్యార్థుల భవిష్యత్తు కోసం ముఖ్యమంత్రిగా వైఎస్ఆర్ చేపట్టిన కార్యక్రమాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయి. రైతులకు ఉచిత విద్యుత్ కావచ్చు, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్,పేదలకు ఆరోగ్యశ్రీతో ఉచిత వైద్యం,108 సేవలు, రూ.2 కే కిలో బియ్యం, రైతుల పొలాలను తడిపేందుకు జలయజ్ఞం వంటి పథకాలను ప్రవేశపెట్టి ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానాయకుడు వైఎస్ఆర్ అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగా హనుమంతరావు,మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి,మండల ఐఎన్టీయూసీ అధ్యక్షుడు కోరంపల్లి చంటి, మండల బీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు బుచ్చి రామయ్య,మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాణావత్ వెంకటరమణ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, నిడమనూరు వంశీకృష్ణ, అల్లాడి గోపాల్ రావు,పులి బండ్ల చిట్టిబాబు,పత్తే పరపు సంగయ్య,బిట్ర ఉద్దండయ్య, బాలునాయక్,బాజీ,బండారు నరసింహారావు,మోదుగుబాబు, మాగం ప్రసాద్,మైలవరపు చక్రి, లక్ష్మి స్వాతి,బహటం వనజ, జాకిర్ హుస్సేన్,సూర్యదేవర కోటేశ్వరావు జింకల కోటేశ్వరరావు రామారావు, సామినేని రామనాధం,తన్నీరు రామకృష్ణ మునుగోటి వెంకటేశ్వరరావు,దూదేకుల జానీ,తుమ్మల శ్రీనివాస్,మొదలగువారు పాల్గొన్నారు.



# ముత్యాల పోచమ్మకు ముక్కుపుడక అందజేత

ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధిరాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తా బాద్ మండలం మద్దికుంట గ్రామంలోని శ్రీ ముత్యాల పోచమ్మ తల్లి అమ్మవారికి ముక్కుపుడక అందించిన భాగ్యశ్రీ శరత్ రావు

# కొత్తపేటలో కరెంట్ కష్టాలు...



మన సాక్షి గొంతుక. జులై 9(కేశంపేట)రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలోని కేశంపేట మండల పరిధిలోని కొత్తపేట గ్రామం గత కొంతకాలంగా తీవ్ర విద్యుత్ సమస్యలు ఎదుర్కొంటోంది. రైతులు డీడీలు కట్టిన ట్రాన్స్ఫార్మర్లను మంజూరు చేయకపోవడం, గ్రామంలో లూజు వైర్లు ప్రమాదకరంగా వేలాడటం, లైన్మెన్ లేక ప్రజలు ఇబ్బందులు పడటం వంటి అంశాలపై అధికారులు సరైన స్పందన చూపకపోవడంతో గ్రామస్తులు ఆందోళనకు గురయ్యారు.ఈ నేపథ్యంలో గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ కామ్లే కార్ నవీన్ కుమార్, మాజీ ఎంపీటీసీ మల్లేష్ యాదవ్, నాయకులు జగన్ రెడ్డి, కృష్ణల ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ శ్యామ్ సుందర్ రెడ్డిని కలిసి 21 పేజీల వివరాలతో కూడిన వినతిపత్రం సమర్పించారు. సమస్యల తీవ్రతను గ్రహించిన డి.ఈ. అధికారుల అలసత్వంపై విచారం వ్యక్తం చేస్తూ, అన్ని పనులు పది రోజుల్లో పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. లైన్మెన్ నిధుల సమస్య పరిష్కారానికి తొందరగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.



## కార్పొరేట్ హాస్పటల్ కు దీటుగా...

# మహేశ్వరం ప్రభుత్వ ఆసుపత్రి

### జర్నలిస్టుల ఆధ్వర్యంలో.. డాక్టర్లతో సమావేశం

మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో ఉన్నటువంటి.. ప్రభుత్వ ఆసుపత్రి పైన కొంతమంది వ్యక్తులు బురదజల్లే ప్రయత్నాలు చేస్తే వెంటనే సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ ఆధ్వర్యంలో.. హాస్పటల్ లో ఉన్న వైద్యులను సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది వైద్యం పొందుతున్నటువంటి ప్రతి ఒక్కరూ హాస్పటల్లో డాక్టర్స్ గాని నర్సులు గాని అందరూ చాలా బాగా చూసుకుంటున్నారని తెలియజేశారు. అంతేకాకుండా జర్నలిస్టులు అందరూ కలిసి హాస్పటల్ మొత్తం తిరిగి చూడడం అలాగే అక్కడ చూసినట్టయితే కొంతమంది తప్పుడు ప్రచారం ఏదైతే చేస్తున్నారో ఆ విధంగా ఏ ఒక్కటి లేదు దయచేసి ప్రభుత్వ ఆసుపత్రిని తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు మానుకోవాలని జర్నలిస్టులు అందరూ కూడా తెలియజేశారు అనంతరం డాక్టర్లతో అక్కడ ఉన్నటువంటి సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది ఉదయం ఒకటే కాకుండా రాత్రివేళలా ఎలాంటి కేసులు వచ్చినా మేము చూస్తున్నామని వాళ్లు స్పష్టం చేశారు ఈ యొక్క కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ ప్రజా తీర్పు పత్రిక యాదగిరి, సీనియర్ జర్నలిస్టు అన్వేషణ పత్రిక పద్మారావు మున్నూరు కాపు, సీనియర్ జర్నలిస్టు హైదరాబాద్ ఎస్టేట్ పత్రిక మహేష్ గౌడ్, పోలీస్ నిఘా సీనియర్ జర్నలిస్ట్ కిరణ్, మరియు మన సాక్షి గొంతుక, నేటి సాక్షి, రాయల్ పోస్ట్, జర్నలిస్టులో ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని ఎవరైనా సరే ఆస్పటల్ దగ్గరికి వచ్చి ఎలాంటి హడావిడి చేయాలని చూసినా వెంటనే పోలీస్ సిబ్బందికి లేదా మాకు తెలియజేయాలని డాక్టర్లకు సూచించడం జరిగింది

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం 09 జులై 2025

# మందాడి అనిల్ కి ఘన సన్మానం



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జులై 8 హైదరాబాద్ హైదర్ గూడ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో మాజీ ఎంపీ మందాడి అంజన్ కుమార్ యాదవ్,కుమారుడు రాజ్యసభ సభ్యులు మందాడి అనిల్ కుమార్ యాదవ్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా నియమితులైన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సందే వేణి మహేంద్ర నాత్ యాదవ్ అధ్యక్షతన సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ మంగళవారం మర్యాదపూర్వకంగా శాలువాతో ఘనంగా సన్మానం చేసి హార్థిక శు భాకాంక్షలు తెలిపారు అనంతరం ఆయనకు తెలంగాణ రాష్ట్ర గొల్ల కురుమల సమస్యలపై వినతి పత్రం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 30% ఉన్న గొల్ల కురుమలకు యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలనీ రాజకీయరంగంలో స్థానిక ఎలక్షన్లో ఎంపిటిసి జడ్పిటిసి సర్పంచులు కార్పొరేషన్ చైర్మన్ కార్పొరేటర్లు కౌన్సిలర్లకు రిజర్వేషన్లు ప్రాధాన్యత కల్పించాలని మినీ పాల డైరీలు 80% సబ్సిడీ 5 లక్షల నుండి 10 లక్షల వరకు రుణాలు కేటాయించాలని చదువుకున్న యువతీ యువకులకు పశుసంవర్ధక శాఖలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఫారెస్ట్ అధికారుల వేధింపులు అరికట్టి అడవిలో పాడి పశువులు మేపుకొనుటకు అనుమతి కల్పించాలని ప్రతి మండల కేంద్రం లో రెండు ఎకరాలు కేటాయించి వారసంత ఏర్పాటు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాకు ఒక మాంస విక్రియ కేంద్రాలను 5 ఎకరాల భూమి కేటాయించి కమిటీ హాల్ మరియు మార్కెట్ యార్డ్ నిర్మించాలని పిడుగుపాటుకు పాము కాటుకు కరెంట్ షాక్ తో కానీ ప్రమాదవశాత్తు,రైతులు చనిపోతే వారికి 10 లక్షల కు ప్రమాద బీమా ఇవ్వాలని అలాగే గొర్రె మేకలు చనిపోతే 10 వేల చొప్పున నష్టపరిహారంగా ప్రమాద బీమా ఇవ్వాలని వినతి పత్రం అందజేశారు, అదేవిధంగా రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గొల్ల కురుమల సమస్యలకు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు,ఈ సందర్భంగా, పీసీసీ అధ్యక్షులు, సీఎం,రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ కి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా ఇవ్వడం హర్షించదగ్గ విషయంగా భావిస్తూ వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు శ్రీనివాస్ యాదవ్, దాడి రాజబాబు దయ్యాల స్వామి కాటవేణి మహేష్ యాదవ్ రాజేష్ సతీష్ మహేందర్ నాయకులు పాల్గొన్నారు.




## జూలై 9న జరిగే అఖిల భారత సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయండి

మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో ఏఐటియుసి ఐఎన్టియుసి ముఖ్య కార్యకర్తల సమావేశం ఏఐటీయూసీ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి పి. దేవేంద్ర గౌడ్ అధ్యక్షత వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బి దత్తు నాయక్, ఐ ఎన్ టి యు సి మండల అధ్యక్షులు శివ వారు హాజరై మాట్లాడుతూ జులై 9న జరిగే అఖిల భారత సార్వత్రిక సమ్మెను కార్మికులు, ఉద్యోగస్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈఎస్ఐ హాస్పిటల్లో నియమించాలని డిమాండ్ చేశారు తాత్కాలికంగా తుక్కుగూడ కేంద్రంలో ఈఎస్ఐ డిస్పెన్సర్ సెంటర్ నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మహేశ్వర మండల అధ్యక్ష కార్యదర్శులు పి దేవేంద్ర గౌడ్ కొమ్మ గళ్ళ రాజు ఎం యాదగిరి శివ రమేష్ జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.



## బడంగ్ పేట్ లో బిజెపి నాయకుల ధర్నా

మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పార్కుల స్థలాలు, పబ్లిక్ ప్రాపర్టీలు క్రమంగా భూ మాఫియా చేతుల్లోకి వెళ్తున్నాయి. ప్రజల కోసం కేటాయించిన ఈ స్థలాలు కబ్జా అవుతున్నా, అధికార యంత్రాంగం చేతులెత్తేసినట్టుగా వ్యవహరిస్తోంది.భారతీయ జనతా పార్టీ తరఫున కలెక్టర్ కార్యాలయం, సీడీఎంఏ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయానికి అనేకసార్లు ఫిర్యాదులు చేసినా ం స్పందన శూన్యం. ఈ నేపథ్యంలో బీజేపీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట ఈరోజు నిరసన కార్యక్రమం చేపట్టింది. అధికారుల నిర్వాకాన్ని తీవ్రంగా ఖండించిన బీజేపీ నాయకులు, భవిష్యత్తులో ఇటువంటి అక్రమాలను సహించబోమని, ప్రజల హక్కుల కోసం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.“కబ్జాదారులకు కమిషన్లు తీసుకుని అండగా నిలుస్తున్న అధికారుల్ని కూడా బీజేపీ ప్రశ్నించక తప్పదు. ప్రజాసంపత్తి పరిరక్షణకు ఇది ఒక శంఖనాదం”బీజేపీ హెచ్చరిక. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రాళ్లగుడం రామకృష్ణారెడ్డి రాముడి వీర కర్ణ రెడ్డి మాజీ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి మాజీ కార్పొరేటర్లు గడ్డం లక్ష్మారెడ్డి దడిగా శంకర్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తర మల్లేష్ యాదవ్ నవార శ్రీనివాస్ రెడ్డి జక్కిడి మధుసూదన్ రెడ్డి మంగపతి నాయక్ కొంతం ప్రకాష్ రెడ్డి తీగల సురేందర్ రెడ్డి లాల సందీప్ కుంటి భాస్కర్ బంగారు రాజ్ కుమార్ హేమంత్ రెడ్డి అగ్రిసెట్టి సైదులు బిట్టు శశి రెడ్డి కొంత మురళీధర్ రెడ్డి ప్రవీణ్ గౌడ్ లక్ష్మీనారాయణ నగేష్ రాష్ట్ర జిల్లా కార్పొరేషన్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కంటి శిబిరానికి విశేష స్పందన



కల్వకుర్తి, జూలై 9 (మన సాక్షి గొంతుక):పట్టణ కేంద్రంలోని సీకేఆర్ కళ్యాణ మండపంలో గత నాలుగు రోజులుగా జరుగుతున్న ఉచిత కంటి వైద్య శిబిరానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది. ఐక్యత సంస్థ అధ్యక్షుడు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకుడు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో ఈ శిబిరం నిర్వహించబడుతోంది. శంకర నేత్ర చికిత్స కేంద్రం వైద్య బృందం ఆధ్వర్యంలో నిపుణులు సేవలు అందిస్తున్నారు.మంగళవారం నాలుగో రోజు శిబిరాన్ని 800 మందికి పైగా రోగులు సందర్శించారు. వీరిలో 550 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, 350 మందికి పైగా వారికి అవసరమైన కంటి అద్దాలు ఉచితంగా పంపిణీ చేశారు. శస్త్రచికిత్స అవసరమైన 30 మంది రోగులను ఎంపిక చేసి, వారిలో 28 మందికి కంటి శుక్లాల ఆపరేషన్లు విజయవంతంగా పూర్తయ్యాయి.ఈ సందర్భంగా సుంకిరెడ్డి మాట్లాడుతూ, “మన కళ్లను నిర్లక్ష్యం చేయకూడదు. చిన్న చిన్న సమస్యలే పెద్ద సమస్యలకు దారితీయవచ్చు. అందుకే ప్రజల కంటి ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశాం. గత నాలుగు రోజులలో దాదాపు 3000 మందికి పైగా ఈ శిబిరాన్ని సందర్శించగా, 2200 మందికి కంటి పరీక్షలు నిర్వహించాం. 1300 మందికి పైగా వారికి అవసరమైన కంటి అద్దాలను ఉచితంగా అందించాం. 120 మందిని శస్త్రచికిత్సకు ఎంపిక చేయగా, అందులో చాలామందికి చికిత్సలు పూర్తయ్యాయి. ఆదివారం వరకు ఈ శిబిరం కొనసాగుతుంది. ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలి” అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఐక్యత సభ్యులు నరేందర్ గౌడ్, యూసఫ్ బాబా, గణేష్, యాదయ్య, రమేష్ నాయక్, శేఖర్, రాఘవేందర్, శ్రీపతి, శ్రీను, నాగిళ్ల శివ, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాల అభివృద్ధికి ఆదర్శంగా దాతృత్వం

### చిన్న చిలకమర్రి ప్రాథమిక పాఠశాలకు బ్యాండ్‌సెట్ విరాళంగా అందజేత దాత విజయేందర్ రెడ్డికి హెచ్‌ఎం కృష్ణయ్య కృతజ్ఞతలు



షాద్‌నగర్, జూలై 8 (మన సాక్షి గొంతుక):ఫరూఖ్‌నగర్ మండలం చిన్న చిలకమర్రి గ్రామానికి చెందిన విజయేందర్ రెడ్డి తన దాతృత్వంతో గ్రామాభివృద్ధిలో ఆదర్శంగా నిలిచారు. మంగళవారం ఆయన గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ప్రార్థనల కోసం ఉపయోగపడే బ్యాండ్‌సెట్‌ను విరాళంగా అందజేశారు.పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణయ్యకు స్వయంగా బ్యాండ్‌సెట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ,“విద్యార్థుల ఆధ్యాత్మిక అభివృద్ధికి తోడ్పడేలా ఈ చిన్న సహాయం చేశాను. వారి విద్యా ప్రయాణంలో భాగస్వామ్యం కావడం గర్వంగా ఉంది,” అని అన్నారు.హెచ్‌ఎం కృష్ణయ్య మాట్లాడుతూ,“బ్యాండ్‌సెట్ లాంటి ఉపకరణాలు ప్రార్థన సమయంలో విద్యార్థుల్లో నియమశీలత, శ్రద్ధ పెంపొందించడంలో సహాయపడతాయి. ఈ ప్రయత్నం ఇతర దాతలకు స్ఫూర్తిదాయకంగా నిలవాలి,” అని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగిళ్ల జగదీశ్వర్, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఇలాంటి దాతృత్వ చర్యలు పాఠశాల అభివృద్ధికి ఎంతో మేలు చేస్తాయని గ్రామస్థులు అభినందనలు తెలిపారు.



## జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడమే టీడబ్ల్యూజేఎఫ్ లక్ష్యం



మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)జర్నలిస్టు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నూతన కమిటీ అధ్యక్షుడిగా తడక నర్సింహా అన్నారు. టిడబ్ల్యూజేఎఫ్ (తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్) జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం న్యాయ పోరాటం చేస్తుందని టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి సైదులు అన్నారు. మంగళవారం మహేశ్వరం మండల కేంద్రంలోని రఘుపతి కాంప్లెక్స్ లో టిడబ్ల్యూజేఎఫ్ మహేశ్వరం నియోజకవర్గం నూతన కమిటీని ఎన్నుకున్నారు.టిడబ్ల్యూజేఎఫ్ మహేశ్వరం నియోజకవర్గం నూతన కమిటీటిడబ్ల్యూజేఎఫ్ మహేశ్వరం నియోజకవర్గం అధ్యక్షుడిగా తడక నర్సింహ,కార్యదర్శిగా కోర్వి సురేందర్ ముదిరాజ్, ఉపాధ్యక్షులుగా రాందాస్, మిద్దింటి ప్రభాకర్,మీసాల శ్రీనివాస్ రావు, సహాయ కార్యదర్శులుగా పార్లకుర్ల వెంకటేష్,మారమోనీ ప్రశాంత్, కోశాధికారిగా రాజు, ప్రచార కార్యదర్శిగా రాజేశ్వరిని ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ రిపోర్టర్లు గణేష్ ,సురేష్, టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు శ్రీరాములు,శేఖర్, ఆంజనేయులు,చండీశ్వర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్షుడు తడక నర్సింహా మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గం జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు.




## బిఎల్ఓలకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్లో భాగంగా శిక్షణ కార్యక్రమం

మన సాక్షి గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి మంద అశోక్ మధిర మండలంలో గల బిఎల్ఓ లకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లో భాగంగా శిక్షణ కార్యక్రమం స్థానిక టివిఎం స్కూల్లో తాసిల్దార్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గౌరవ తహసిల్దార్ ఆర్. రాంబాబు మాట్లాడుతూ బిఎల్ఓ లు అందరూ మీ పరిధిలోగల 18 సంవత్సరాలు నిండిన వారిని ఓటరుగా నమోదు చేయాలని, ప్రతి బిఎల్వో ఫారం 6,6%ూ%,7,8 లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, క్షేత్రస్థాయిలో మీ మీ విధులను చక్కగా నిర్వహించాలని మీ పాత్రను సమర్థవంతంగా పోషించాలని తెలిపారు. తరువాత ఎన్నికల డి టి డేవిడ్ కరుణాకర్ మాట్లాడుతూ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎస్ ఐ ఆర్ లో బిఎల్ఓ విధులు ,ఇంటింటి హౌస్ టు హౌస్ గణన గురించి మరియు ప్రతి బి ఎల్ ఓ బి ఎల్ ఓ యాప్,ఓటర్ హెల్ప్ లైన్ యాప్, సి విజిల్ యాప్ కలిగి ఉండాలని తెలిపారు.తరువాత లిమధిర నియోజకవర్గం ఏ ఎల్ ఎం టి లు ఎండి. జమీర్ జె విశ్వనాథం లు శిక్షణ కార్యక్రమంలో ఫారం 6,6%ూ%,7,8 మరియు ఇ ఆర్ ఓ ఆఫీసులో తయారు చేయవలసిన మరియు అభ్యంతరాలకు సంబంధించిన వివిధ ఫారాలు 9, 10, 11,11 ఏ 11 బి నజరీ నక్ష, బిఎల్ఓ ఆప్ ఓటర్ హెల్ప్ లైన్ యాప్ బూత్ స్థాయి వాలంటీర్లు బి ఎల్ వి బూతు స్థాయి అవగాహన బృందాలు బి ఎల్ ఏ బూత్ లెవెల్ ఏజెంట్ బి ఎల్ ఏ స్పెషల్ ఇంటెన్సీ రివిజన్ ఎస్ ఐ ఆర్ ల గురించి పూర్తి అవగాహనతో పి పి టి ల ద్వారా వివరించడం జరిగినది చివరగా బిఎల్ఓ ల అందరికి ఆన్లైన్ లింకు ద్వారా ఎగ్జామ్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ భాను ప్రసాద్ ఏ ఎస్ ఓ సాయి, ఎస్ ఏ వాసు ఆఫీసు సిబ్బంది మండలంలోని బిఎల్వోలు పాల్గొన్నారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
# మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ







## వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలు పాలాభిషేకం

మన గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి మంద అశోక్బోనకల్ మండలం ముష్టి కుంట్ల గోవిందపురం ఎల్ గ్రామాలలో బోనకల్ మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇరుగు జానేసు ముష్టికుంట్ల గ్రామ అధ్యక్షుడు ఎస్కే షరీఫ్ మండల నాయకులు మర్రి ప్రేమ్ కుమార్ ఎస్కే నభి సాహెబ్ మంద నాగరాజు రెహమాన్ బాలశివరీ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్ర తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆయన విగ్రహానికి పాలాభిషేకం చేసి ఆ మహనీయుడు పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మాట ఇస్తే సప్త సముద్రాల దాటిన నెరవేర్చగల నేర్పరిపరితనం ఆ మంచి మనిషి సొంతం రైతన్నలకు సాటి రైతుగా అవ్వ తాతలకు కొడుకుగా అక్కాచెల్లెళ్లకు అన్నగా అన్నాదమ్ములకు సోదరుడిగా ఆయన చూపే ప్రేమ అజరామరం నీ పాలనలో పేద ధనిక వర్గాల తేడా లేకుండా ప్రతి గడప లబ్ధి పొంది ఆ రూపం ప్రజల గుండెలలో ప్రజలం ఒక్క రూపాయికి వైద్యం చేసిన మహనీయుడు ఆరోగ్యశ్రీ మహాదాత రాజశేఖర్ రెడ్డి పిల్లల చదువులకు ఫీజు రీయిమెంట్ చేసిన మహా నాయకుడు రైతులకు ఏకధాటిగా రుణమాఫీ చేసిన రైతుబంధువుడు ఇలా చెప్పుకుంటూ పోతే అలాంటి మహనీయుడు చనిపోయిన ప్రజల గుండెలలో స్థిరస్థాయిగా నిలిచిన నాయకుడు డాక్టర్ రాజశేఖర్ రెడ్డి ఆయన వేడుకలు ఘనంగా జరిగాయి.



## జన హృదయ నేత వై.యస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు

మన సాక్షి గొంతుక/మల్యాల ప్రతినిధి నేరెళ్ళ శ్రీనివాస్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి పేద ప్రజల కోసం ఆరోగ్యశ్రీ, మహిళలకు పావలా వడ్డీ రుణాలు, ఇందిరా జలప్రభ, రాజీవ్ యువశక్తి, సంక్షేమ పెన్షన్లు, బడిబాట, పేదలకు భూ పంపిణీ, ఇందిరమ్మ ఇండ్లు లాంటి అనేక పథకాలు పేద ప్రజల కోసం తీసుకొచ్చిన మహానుభావులు వారు ప్రజల గుండెల్లో ఎప్పుడూ ఉంటారని కొనియాడారు .ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి వెలుమ లక్ష్మారెడ్డి దారం ఆదిరెడ్డి , యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శనిగారపు తిరుపతి, మ్యాక లక్ష్మణ్, ఎండి ఇమామ్,మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నాగులపేట సంజీవ్ కోరే రెడ్డి , నరసింహారెడ్డి, కొండపత్తిని అనిల్ , కోరేపు వెంకటేష్, మిలిటరీ శ్రీనివాస్, కొట్టేపల్లి బాబు , చిరుత మారుతి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## జెల్ పల్లి లోపద్మశ్రీ అవార్డు గ్రహీత జన్మదిన వేడుకలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం జల్ పల్లి మున్సిపాలిటీ. జల్ పల్లి గ్రామంలో అన్నగారి వర్గాల ఆశాజ్యోతి పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించిన ఎమ్మార్పీఎస్ నాయకులు ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ 31 సంవత్సరాలుగా ఎన్నో ఉద్యమాలు నిర్వహించి ఏ బి సి డి వర్గీకరణ సాధించిన మాదిగ జాతి ముద్దుబిడ్డ అభినవ అంబేద్కర్ మందకృష్ణ మాదిగ అన్న కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మరియు గ్రామ కమిటీ నాయకులు ఈ కార్యక్రమంలో గ్రామ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు యంజాల కృష్ణవేణి. వై నరసింహ మాదిగ. వై సుదర్శన్. వై మహేందర్. వై జంగయ్య. జి రవీందర్. వై రామారావు. వై మహేందర్. మాజీ వార్డ్ నెంబర్ యాదగిరి. వై నరసింహ. పత్రిక విలేకరి వై యాదగిరి. మాజీ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఆర్ దానయ్య మాదిగ. ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు వై దేవేందర్. ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ వై శివకుమార్. వై జీవన్. గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ కట్టెల రాములు. మాజీ సర్పంచ్ మాజీ కో ఆప్షన్ సభ్యులు సూర్ రెడ్డి కృష్ణారెడ్డి. కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జాంగిర్. మాజీ వార్డ్ నెంబర్ దూడల సుధాకర్ గౌడ్. మాజీ మాజీ కౌన్సిలర్లు బి యాదగిరి. కే లక్ష్మీనారాయణ. పల్లపు శంకర్. షేక్ అఫ్జల్. దూల కృష్ణ గౌడ్. బిజెపి నాయకులు గొరిగే మల్లేష్. శాంత కుమార్. డి బాల్ రాజ్ గౌడ్. రంగారెడ్డి జిల్లా.కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగం అధ్యక్షులు మస్నా రవికుమార్. మాజీ వార్డ్ నెంబర్ నాగభూషణం. మరియు మున్సిపల్ సూపర్వైజర్ బి కుమార్. సానిటైజర్ ఆఫీసర్ శ్రీనివాస్. బాలమణి.ఆర్ బాలయ్య వై మహేందర్. బాలయ్య. శ్రీశైలం మరియు గ్రామ ఎమ్మార్పీఎస్ నాయకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## బోనమెత్తి రావమ్మ పూర్తి పాట పోస్టర్ ఆవిష్కరించిన ప్రముఖ శివశక్తి జోగిని శ్యామల

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ: జిల్లా కేంద్రంలోని జెఎస్.కె ట్యూన్స్ సమర్పణలో బోనమెత్తి రావమ్మ రంగమేక్కి అడవమ్మ సరికొత్త బోనాల పాట పోస్టర్ ను మంగళవారం హైదరాబాదులోప్రముఖ శివశక్తి తెలంగాణ జోగిని శ్యామల ఆవిష్కరించి పూర్తి పాటను యూట్యూబ్ ఛానెల్ లో విడుదల చేశారు.ఈపాట జనగామ జిల్లా పరిసర ప్రాంతాలలో వీడియో చిత్రీకరణ చేశారు.ఈ పాట రచన సంగీతం చిలుమోజు సాయికిరణ్ చేయగా జ్యోతిక ముదిరాజ్ గానం చేసి మెయిన్ లీడ్ గా నటించారు.ఈ సందర్భంగా జోగిని శ్యామల మాట్లాడుతూ భవిష్యత్తులో మరికొన్ని పాటలు రచించి చిత్రీకరించి ఉన్నత స్థాయిలో నిలవాలని జేఎస్కే ట్యూన్స్ బృందాన్ని అభినందించారు.ఛానెల్ ఆదినేత చిలుమోజు సాయికిరణ్ మాట్లాడుతూ ఎంతో శ్రమించి పాటను షూటింగ్ చేశామని,ఇదివరకు ఆదరించనట్టే ఈ పాటను కూడా అందరూ వీక్షించి చానెల్ ను సబ్స్క్రయిబ్ చేసుకొవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జోగిని శ్యామల,చిలుమోజు సాయికిరణ్,జ్యోతిక ముదిరాజ్,జానపద గాయకులు సూర్యప్రకాశ్ తదితర కళాకారులు పాల్గొన్నారు.



## గొర్రెలు మేకలకు నట్టల మందులు సరఫరా చేయాలి

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ: గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జనగామ కమిటి జిల్లా ఆధ్వర్యంలో గొర్రెల మేకలకుగత మూడు సంవత్సరాలుగా నట్టల నివారణ మందులు సరఫరా ప్రభుత్వం నిలిపివేయడం జరిగిందని,వెంటనే జీవాలకునట్టల నివారణ మందులు సరఫరా చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ కు వినతి పత్రం అందజేశారు.అలాగే గత ప్రభుత్వంలో గొర్రెల పంపిణీ కోసం ఒక్కొక్కరు జిల్లా కలెక్టర్ పేరు మీద డిడి లు తీసిన వారికి డబ్బు వాపస్ చెల్లించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మోటే దేవేందర్,ప్రధాన కార్యదర్శి మోటే నరేందర్,పట్టణ అధ్యక్షుడు పులిగిల్ల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత కడియం శ్రీహరి



స్టేషన్ ఘన్‌పూర్, జూలై 08, (మనసాక్షి గొంతుక) : స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అని చిల్పూరుగుట్ట దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు అన్నారు. మంగళవారం చిల్పూరు మండల కేంద్రంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి 74వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీధర్ రావు మాట్లాడుతూ దేవాదుల సృష్టికర్త, అభివృద్ధికి చిరునామా కడియం శ్రీహరి అన్నారు. ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నియోజకవర్గానికి 800కోట్ల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదప్రజల సంక్షేమానికి పాటు పడుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామీణ ప్రాంతాల అభివృద్దే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుంది

-కోటి 89 లక్షల రూపాయల నిధులతో పనులు ప్రారంభం
ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. యాచారం మండల పరిధిలోని కొత్తపల్లి, తక్కలపల్లి, నంది వనపర్తి, నస్దిక్ సింగారం, అయ్యవారు గూడ, యాచారం లో కోటి 89 లక్షల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులకు గ్రామాలలో శంకుస్థాపనలు, ప్రారంభించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి . రైతులకు ఇయ్యంది ఎక్కడ ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, బిఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి, నందివనపర్తి మాజీ సర్పంచ్ కంబాలపల్లి ఉదయశ్రీ రవీందర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు నర్రె శ్రీశైలం, మూడేడ్ల వెంకటరెడ్డి, నెర్ర భాష, కొడవ గంటి శ్రీనివాసరెడ్డి, యాచారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మస్కు నరసింహ, కొత్తపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు రన్ని, తక్కలపల్లి మాజీ ఎంపీటీసీ గడల మల్లేష్ , కోరే జగదీశ్వర్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సింకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం





కల్వకుర్తి, జూలై 8 (మన సాక్షి గొంతుక)రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు సింకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సమక్షంలో కల్వకుర్తి పట్టణంలో నాలుగు రోజులుగా కొనసాగుతున్న ఉచిత కంటి వైద్య శిబిరం ప్రజల నుంచి విశేష స్పందన పొందుతోంది. శంకర నేత్రాలయం సహకారంతో, ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో సి.కే.ఆర్ ఫంక్షన్ హాల్ వద్ద నిర్వహిస్తున్న ఈ శిబిరంలో ఇప్పటివరకు 3,000 మందికిపైగా హాజరయ్యారు. వారిలో 2,200 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, 1,300 మందికి ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేశారు. అలాగే 120 మందిని శుక్లాల శస్త్రచికిత్స కోసం ఎంపిక చేశారు. సోమవారం ఒక్కరోజే 800 మంది హాజరై 28 మందికి శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తయ్యాయి.ఈ సందర్భంగా సింకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ కంటి ఆరోగ్యం జీవితంలో ఎంతో కీలకం. మనం చిన్నగా చూస్తే, అది పెద్ద సమస్యగా మారుతుంది. అందుకే ఈ శిబిరం ద్వారా గ్రామస్థులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్న సంకల్పంతో ముందుకొచ్చాం. ఎవరు అధికారంలో ఉన్నా, లేకున్నా %-% ప్రజల అవసరమే నాకు ముఖ్యమైనది. సేవ చేయడం ద్వారానే ప్రజల మద్దతు సంపాదించాలి. ఆపరేషన్ అవసరమైతే కూడా ఉచితంగా చేస్తామని చెప్పారు. ఇలాంటి సేవలు చేయగలగడం నిజంగా గొప్ప విషయం."కల్వకుర్తికి చెందిన శాంతమ్మ అనే మహిళ మాట్లాడుతూపోలికలతో వచ్చాం. ఇక్కడ డాక్టర్లు సుముఖంగా పరీక్షలు చేశారు. అద్దాలు ఇచ్చారు. పది కిలోమీటర్ల దూరం నుంచి వచ్చా. ఇలాంటి శిబిరాలు మా గ్రామంలో కూడా చేయించాలనిపిస్తోంది.ఈ కార్యక్రమంలో నరేందర్ గౌడ్, యూసఫ్ బాబా, గణేష్, యాదయ్య, రమేష్ నాయక్, శేఖర్, శ్రీపతి, నాగిళ్ల శివ, కళ్యాణ్ తదితరులు శిబిర నిర్వహణలో చురుకుగా పాల్గొన్నారు.నిర్వాహకులు మాట్లాడుతూఈ శిబిరం ఆదివారం వరకు కొనసాగుతుంది. ఆసక్తి ఉన్నవారు ముందస్తు నమోదు చేసుకుని పరీక్షలు చేయించుకోవచ్చు. అవసరమైన వారికి శస్త్రచికిత్సలు కూడా పూర్తిగా ఉచితంగానే నిర్వహించబడతాయి."

